## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక






కర్నూలు సంపుటి : 04 సంచిక : 13 శుక్రవారం 26-04-2024 పేజీలు :04 వెల:రూ. 2.00


# రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర



**అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు**

**వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..**

**బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే**

**జీఎస్టీతో ప్రజలపై మోయలేని భారం**

**బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్**

**గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్25: రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం-వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావా లని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదే ళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపిం చారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుం దన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని. .భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ, అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిప డ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపిం చారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధ ంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. . ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపె÷-టటె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి ÷ర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

## వరంగల్ పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం**

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ మే 2వ తేదీన జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మే 13. ఈ ఉప ఎన్నికకు మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వరంగల్ - ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

# అమరవీల స్థూపం వద్దకు రా..



**రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?**

**రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం**

**నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!**

**సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్**

హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్?కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్?కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్?లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబొతున్నదని జోస్యం చెప్పారు. 10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్?కు మెదక్?కు వచ్చినట్లు తెలిపారు. మెదక్?ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్?కు లేదని చెప్పారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ అని ఈ సందర్భంగా మరోసారి చెప్పారు.

అందమైన నాలుగు లైన్ రహదారి తీసుకు వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు అని బాండ్ పేపర్ మీద రాసారు. ఇప్పుడు బాండ్ పేపర్ పరువు తీశారు అని ఎద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రికి తన ఎత్తు గురించి ఉన్న ధ్యాస రైతుల సమస్య పట్ల లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 200 పైగా రైతులు చనిపోయారు. ఆటో కార్మికులు 30 మంది చనిపోయారని.. వారిని పరామర్శించకుండా ఢిల్లీలో తిరుగుతారని కౌంటర్ వేశారు. బిజెపి రఘునందన్ మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమే అని విమర్శించారు. దుబ్బాకలో అలాగే మాట్లాడితే అక్కడ ప్రజల బుద్ధి చెప్పారని తెలిపారు. బిజెపి ఏ వర్గాలకు మేలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ వాళ్ళ మెడలు ఒంచడం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ వాళ్లను భూమి మీద దించాలంటే వెంకట్రామ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## కాళేశ్వరంపై అధికారులతో జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

**అవకతవకలపై పలు విషయాల్లో ఆరా**

**అవసరమైతే కెసిఆర్‌తోనూ విచారిస్తామని వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్25 :కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో జ్యూడిషియల్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత, పిల్లర్ల కుంగుబాటుపై జసిస్ట్ చంద్రఘోష్, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్ ను పిలిచి మాకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. నిపుణుల అభిప్రాయాలను తీసుకొని విచారణ మొదలు పెడతామని జస్టిస్ చంద్రఘోష్ అన్నారు. విచారణలో ఎన్ డీ ఎస్ ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంజనీర్లు, ఎన్ డీఎస్ ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామన్నారు. వీరిచ్చే టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపం

**ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య**

**ఫెయిలవుతాననే భయంతో మరో విద్యార్థిని ఆత్మహత్య**

**తెలంగాణలో పలు చోట్ల విషాద ఘటనలు**


హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపంతో కేవలం ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరొక విద్యార్థిని ఫెయిలవుతాననే భయంతో ఇంకొక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో విద్యార్థుల కుటుంబాల్లో అంతులేని విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్‌కు చెందిన సాయితేజ గౌడ్ (17) అనే విద్యార్థి, హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన హరిణి అనే విద్యార్థిని, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, మంచిర్యాల జిల్లా దొరగారిపల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి.. వారి వారి ఇళ్లలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

**తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే**

**అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్**

**రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా**



సిద్దిపేట,ఏప్రిల్25 : లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మే3న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

## 400సీట్లలో ఒకటి గెలిచాం

**ఇంకా 399 గెలవాల్సి ఉంది**

**బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం**

కరీంనగర్,ఏప్రిల్25 : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరంతా వెంటరాగా రిటర్నింగ్ అధికారికి బండి సంజయ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ



నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

# ఆమ్ ఆద్మీ పార్టీ భవిష్యత్తు ఏంటీ....

దేశ రాజధాని ఢిల్లీ పాలన అనిశ్చితంగానే కొనసాగుతున్నది. ఆప్, బిజెపి రాజకీయ వ్యూహ, ప్రతివ్యూహాల మధ్య ఢిల్లీ గమ్యం ఎటు, ఈ ప్రభుత్వ భవితవ్యం ఏమిటన్నది ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఆప్ ఇటీవలి వరుస ఎన్నికల పరాజయాల వల్ల రాజకీయంగా పగిలిపోయింది మరియు ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం చారిత్రక ఆదేశాన్ని నాశనం చేసిందని బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచే సువర్ణావకాశాన్ని పూర్తిగా తిరస్కరించే స్థితిలో ఉంది. ఘర్షణాత్మక ఎన్‌కౌంటర్లు మరియు వ్యతిరేక రాజకీయాలు వారి ఎన్నికల పునాదిని క్షీణింపజేశాయి. ఢిల్లీలో మే 25న ఎన్నికలు జరగబోతుండడంతో ఈ అనిశ్చిత పరిస్థితులకు కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీహార్ జైలు నుంచి పాలన సాగించేందుకు జైలు నిబంధనలు అనుమతించకున్నా ఆయన అక్కడి నుంచే పాలన సాగిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా చెబుతూ ప్రత్యామ్నాయ ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రపతి పాలన తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. తన స్థానంలో మరో ముఖ్యమంత్రిని ఎన్నుకునే అవకాశమున్నా బిజెపి రాష్ట్రపతి పాలన విధిస్తే అది ఎన్నికల్లో తమకు అనుకూలిస్తుందని కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ సిఎంను ప్రకటించడం లేదు. ఇది గ్రహించిన బిజెపి కూడా రాష్ట్రపతి పాలనకు తొందరపడడం లేదు. దీనితో ఢిల్లీ పాలన గందరగోళం మరి కొంత కాలం కొనసాగే అవకాశాలున్నాయి. ఈ కేసులోని విచారణపరమైన అంశాలతో సంబంధం లేకుండా కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని నిర్ధారించడానికి వీలులేని పరిస్థితి ఎదురైంది. దీంతో ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం అగ్నిపరీక్షలో పడింది. కేజ్రీవాల్ జైలులో ప్రతివారం ఇద్దరు మంత్రులతో ఆయా విభాగాలకు సంబంధించి పాలనా పరమైన అంశాలపై చర్చిస్తారని, సమీక్షించి ఆదేశాలు జారీ చేస్తారని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది. జైలు మేన్యువల్ నిబంధనల ఆచరణ చర్చకు దారి తీసింది. జ్యుడీషియల్ కస్టడీలో ముఖ్యమంత్రులు ఉన్నప్పుడు కల్పించిన అవకాశాలను ఆసరా చేసుకుని కేజ్రీవాల్ జైలు మేన్యువల్ గ్యాప్‌ను ఉపయోగించుకుంటున్నారని, జైలు అధికారులు కూడా దీనికి అనుమతిస్తున్నారన్న అభిప్రాయం వస్తోం ది. అయితే జైలు మేన్యువల్ కార్యాచరణ (మోడస్ ఆపరెండి) అలా లేదు. ముఖ్యమంత్రిగా జైలులో బాధ్యతలు నిర్వర్తించే అవకాశం అది కల్పించడం లేదు. కేబినెట్ సమావేశాలు నిర్వహించడం కానీ, ఫైళ్లను సమీక్షించడం కానీ జైలు మేన్యువల్ ప్రకారం వీలుకాదు. ముఖ్యమంత్రిగా కొనసాగడానికి కేజ్రీవాల్‌కు చట్టపరమైన అర్హత ఉన్నప్పటికీ, ఆ విధంగా విధులు నిర్వహించడానికి జైళ్ల మార్గదర్శకాలు ఒప్పుకోవు. ఈ విషయంలో ఖైదీల హక్కుల పరంగా జైలు మేన్యువల్ చాలా నిర్మాణాత్మకంగా ఉంది. విచారణలో ఉన్న ఖైదీలు తమ కుటుంబీకులకు, సన్నిహిత బంధువులకు, స్నేహితులకు, న్యాయవాదులకు ఆస్తికి సంబంధించిన వివాదాలపైనే సమాలోచనలు చేయవలసి ఉంటుంది. అలాగే ఆ మేరకు లిఖితపూర్వకంగా డాక్యుమెంట్లపై సంతకాలు చేయడానికి వీలుంటుంది. అంతేకానీ రాజకీయ చిక్కులతో ముడిపడి ఉన్న ఏ వ్యవహారంపైనయినా, సంబంధిత డాక్యుమెంట్లపై సంతకం చేయరాదు. ఈ నిబంధన జైలులో ఉన్న ఏ ముఖ్యమంత్రికైనా వర్తిస్తుంది. ముఖ్యమంత్రిగా సమర్ధవంతంగా పనిచేసే అవకాశం ఈ నిబంధన కల్పించదు. ఈ కారణంగానే భూమి వ్యవహారంలో మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను గత ఫిబ్రవరిలో ఇడి అరెస్ట్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగా పాలన సాగించలేని పరిస్థితి ఏర్పడింది. అరెస్ట్ అయిన తరువాత ముఖ్యమంత్రిని ఎన్నుకోవలసిన అవసరం ఏర్పడింది. రెండు రోజుల తరువాత జార్ఖండ్ ముక్తిమోర్చా నేత చంపాయి సోరెన్‌ను అక్కడి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా నియమించుకుని ప్రమాణ స్వీకారం చేయించింది. నిబంధనల ప్రకారం లెజిస్లేటివ్ సభ్యుడు ఎవరైనా ఏదైనా కేసుల్లో అరెస్ట్ అయినప్పుడు జైలు నుంచి శాసన సభ స్పీకర్‌తో మాత్రమే సంప్రదింపులు జరపవలసి ఉంటుంది. కేజ్రీవాల్ విషయంలో అలా ఏం జరగడం లేదు. తన వారసునిగా ముఖ్యమంత్రి బాధ్యతలు చట్టపరంగా ఎవరికీ అప్పగించలేదు. అధికారికంగా ప్రభుత్వంలో ఎలాంటి హోదాలేని తన భార్య సునీతకు, పార్టీ ఎంఎల్‌ఎలకు, కార్యకర్తలకు జైలు నుంచే ఆదేశాలు అందిస్తున్నారు. తనతో పాటు ఆరుగురే తన ఆదేశాలు అమలు చేసేవారిగా కేజ్రీవాల్ చెబుతున్నారు. ఈ ఆరుగురిలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఉన్నారు. కానీ చట్టపరంగా ఇదెంత వరకు ఆచరణయోగ్యం అన్నది ప్రశ్న. ఢిల్లీలో ఇప్పుడు రాజ్యాంగపరమైన పాలన విచ్ఛిన్నమైందన్న వాదన వస్తోంది. 1991లో రాజ్యాంగంలో చేరిన ఆర్టికల్ 239 ఎబి ఆధారంగా లెఫ్టినెంట్ గవర్నర్ ఢిల్లీలో పరిపాలన నిబంధనల ప్రకారం సాగడంలేదని చెబుతూ రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేసే అవకాశం కూడా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోఅసాధారణ పద్ధతిలో ఢిల్లీ పాలనా వ్యవహారాలను ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సాగించడం తనతోపాటు తన పార్టీని రాష్ట్రపతి పాలన చట్రంలో ఇరుక్కునేలా చేయడమవుతుంది. అందుకని ముఖ్యమంత్రి పదవి నుంచి కేజ్రీవాల్ వైదొలగి, లోక్‌సభ ఎన్నికల ప్రచారంపైనే దృష్టి కేంద్రీకరిస్తే చట్టపరమైన చిక్కులు తగ్గుతాయని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు

# ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం మతోన్మాద బీజేపీని ఓడించండి

జగిత్యాల, ఏప్రిల్ 25 ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు కట్ట బేడుతున్న బీజేపీ కి ఓట్లు అడిగే హక్కు లేదని ,ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం మతోన్మాద బీజేపీ ని ఓడించండని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి రమణ, లెల్లెల బాలకృష్ణ పిలుపు నిచ్చారు.. గురువారం సిపిఎం జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం కర్తవ్యం అనే అంశంపై సీపీఎం నాయకుడు జి. తిరుపతి నాయక్ అధ్యక్షతన
జగిత్యాల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుఎం.వి రమణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ అనుకూల విధానాలతో కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ ఒక శాతం ఉన్న బడా పెట్టుబడిదారుల కొమ్ముగాస్తు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న మతోన్మాద బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజాస్వామ్యం ను కాపాడాలని జగిత్యాల ఓటర్లకు పిలుపు నిచ్చారు..గత 10 ఏళ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్ మతోన్మాద విధానాలు బలపడ్డాయని వీటికి వ్యతిరేకంగా నికరంగా పోరాడిందని.. దేశంలో వామపక్షాలే అని అన్నారు... నరేంద్ర మోడీ గుజరాత్ మోడల్ అని చెబుతున్న గుజరాత్ లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 15 శాతం పైగా పేదరికం అష్ట దరిద్రులు పెరిగారని చెప్పారు. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం ఇది 30% పైగా ఉంటుందని అన్నారు . కానీ కేరళలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే 0.7% లోపలే పేదరికం ఉందని పేర్కొనడం ఉపాధి ,ఉద్యోగ కల్పన మానవ అభివృద్ధి అందరికీ నివాసం కల్పించిందని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయని అన్నారు. శ్రమజీవులైన వ్యవసాయ కార్మికులు, రైతాంగం, కార్మికులు ,కౌలు రైతులకు మేలు జరగాలంటే తిరిగి వామపక్ష అభ్యర్థులను గెలిపించుకోవడం వల్లనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కేరళ మోడల్ నేడు దేశానికి అవసరం అని చెప్పారు. దేశంలో బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతుంటే వాటిని కేరళ ప్రభుత్వం తీసుకోని ప్రభుత్వ రంగంలో నడుపుతున్నదని తెలిపారు.దేశంలో రైతుల నల్లచట్టాలు, నిరుద్యోగ సమస్య మరియు నూతన జాతీయ విద్యావిధానం, కార్మికుల నష్టం చేసే లేబర్ కోడ్లను, ఎన్‌ఆర్సీ,సిఏఏ లాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు కార్పొరేట్ శక్తులకు ఉపయోగం కల్గేలా తీసుకుని వచ్చిన వాటికి వ్యతిరేకంగా పోరాడిందని గుర్తు చేశారు.


**ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్ట బేడుతున్న బీజేపీ కి ఓట్లు అడిగే హక్కు లేదు**

**దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి రమణ, లెల్లెల బాలకృష్ణ**

పార్లమెంట్ లో వామపక్ష పార్టీలు లేకపోవడం వల్లన ప్రజలకు ఎలాంటి నష్టం జరిగిందో దేశ ప్రజలు ఆలోచించాలని అన్నారుయూ.పి.ఏ.-1 ప్రభుత్వం ఉన్నప్పుడు కమ్యూనిస్టులు పార్లమెంట్ లో ఉండటం వల్ల ప్రజా అనుకూల చట్టాలు చేయించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పని చేశారని తెలిపారు. అందుకే దేశాన్ని కార్పొరేట్, మతోన్మాద విధానాలతో నష్టం చేస్తున్న బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఇండియా కూటమి అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు ..ఆనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ గత 10 ఏండ్ల కాలంలో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు.రాజ్యాంగ మౌలిక సూత్రాలను మర్చి మనుస్మృతిని అమలు చేయాలనీ బీజేపీ చూస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ ని ఓడించడం ప్రజల ముందున్న కర్తవ్యం అని అన్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలుదేశ ప్రజల అకౌంట్ లలో నల్లదనం 15 లక్షల రూపాయలు వేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసినరాని విమర్శించారు.. ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్న బీజేపీ కి బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని జైళ్ళల్లో పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, ఎంఏ చౌదరి, పార్టీ నాయకులు గర్వందుల రమేష్, బచ్చల వినోద్, వేములపల్లి వెంకటా చారి, కుంచం శంకర్,కోమటి చంద్రశేఖర్,మల్యాల సురేష్, రజియా సుల్తానా,కౌసర్,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు అధీర్ చౌదరి లేఖ



కోల్‌కతా: సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఈ తరుణంలో పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్, బహరంపూర్ లోక్‌సభ అభ్యర్థి 'అధీర్ రంజన్ చౌదరి' ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు రెండు పేజీల లేఖ రాశారు.చౌదరి రాసిన లేఖలో బహరంపూర్‌లోని పోలీసు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్దేశ్యపూరితంగానే వారు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందిపెడుతున్నట్లు వెల్లడించారు. వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.పోలీసులు తీసుకుంటున్న చర్యలు పార్టీ కార్యకర్తలను నిరుత్సాహపరుస్తాయని అన్నారు. నా ఎన్నికల ప్రచారానికి ఆటంకం కలిగించడానికి ఇది ప్రణాళిక అని కూడా అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడటం న్యాయం కాదని పేర్కొన్నారు. తన కార్యకర్తలను మాత్రమే కాకుండా సన్నిహితులను కూడా పోలీసు అధికారులు వేధిస్తున్నారని అన్నారు.'అధీర్ రంజన్ చౌదరి' కంచుకోట అయిన బహరంపూర్ నియోజకవర్గం నుంచి మళ్ళీ బరిలోకి దిగారు. ఈయనకు ప్రత్యర్థిగా టీఎంసీ 'యూసఫ్ పఠాన్'ను ఎంపిక చేసింది. దీంతో ఇప్పటికే బహరంపూర్ నుంచి ఐదుసార్లు గెలిచిన చౌదరితో.. యూసఫ్ పఠాన్ తలపడనున్నారు.

# హోటల్‌లో అగ్ని ప్రమాదం.. ఆరుగురి సజీవ దహనం


పాట్నా: బిహార్ రాజధాని పాట్నాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. పలువురు గాయపడగా.. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉందిసమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. పాట్నాలోని రైల్వే జంక్షన్ వద్ద హోటల్‌లో మంటలు చెలరేగినట్లు ఉదయం 11 గంటలకు తమకు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ డీఐజీ మృత్యుంజయ్ కుమార్ తెలిపారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. హోటల్ నుంచి సుమారుగా 30 మందిని కాపాడినట్లు తెలిపారు. సిలిండర్ పేలడంతో ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



# భారత్‌తో వాణిజ్య చర్చలు జరపాలి..

**పాక్ ప్రధాని షరీఫ్‌కు వ్యాపారవేత్తల విజ్ఞప్తి..**

భారత్‌తో వాణిజ్య చర్చలు ప్రారంభించాలని పాక్ వ్యాపారవేత్తలు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కి విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా ఉన్న దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పాక్ ఆర్థిక రాజధాని కరాచీలోని సింధ్ ముఖ్యమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని వ్యాపారులు ప్రధానికి సూచించారు. రాజకీయ సుస్థిరతతో పాటు ఎగుమతుల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు



మార్గాలను అన్వేషించేందుకు ప్రధాని వ్యాపారవర్గాలతో సమావేశం నిర్వహించినట్లు డాన్ పత్రిక పేర్కొంది.ప్రస్తుత పరిస్థితుల్లో ఇంధన ఖర్చులు, అస్థిరమైన ప్రభుత్వ విధానాలతో వ్యాపారాలు చేయడం 'దాదాపు అసాధ్యం' అని ప్రధాని వ్యాపారవేత్తలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసించిన వ్యాపారవేత్తలు.. మరిన్ని చర్యలు అవసమని తెలిపారు. క్యాపిటల్ మార్కెట్ల దిగ్గజం ఆరిఫ్ హబీబ్ గ్రూప్ అధిపతి ఆరిఫ్ హబీబ్ మాట్లాడుతూ షెహబాజ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పలు ఒప్పందాలు చేసుకున్నారని.. అవి మంచి ఫలితాలే ఇచ్చాయన్నారు. అలాగే భారత్‌తో వాణిజ్య చర్చలను ప్రారంభించాలని ఆయన ప్రధానికి సూచించారు.భారత్‌తో వాణిజ్యం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. అదే సమయంలో పీటీఐ నేతతో కలవాలని సూచించారు. అయితే, వ్యాపారవర్గాలు సూచించిన వాటిపై ప్రధాని షరీఫ్ నేరుగా స్పందించకుండా తప్పించుకున్నారు. ఆర్థిక వృద్ధి కోసం వ్యాపార వర్గాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకొని.. త్వరలో దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలను ఇస్లామాబాద్‌కు ఆహ్వానిస్తానన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్చలు జరుపుతామన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ పరిస్థితి తీవ్రంగా దిగజారిందని వాపోయారు. 'గతంలో మనలో భాగమై తూర్పు పాకిస్థాన్‌గా పిలుకుచుకున్న బంగ్లాదేశ్‌ను భారమని భావించామని.. ఇప్పుడు ఏ స్థాయికి చేరిందో అందరికీ తెలుసునన్నారు. ప్రస్తుతం మన వారి వైపు చూసి సిగ్గుపడాల్సిన పరిస్థితి ఉంది' అంటూ ప్రధాని పేర్కొన్నారు.

# నయవంచన అంటే ఇదే రేవంత్ రెడ్డి: రఘునందన్ రావు

**పెన్షన్ రూ. 4 వేలు చేస్తానని ఓట్లేయించుకున్నావ్వు**

**ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదు**

**దేశంలో పేద ప్రజలను వంచించిన పార్టీ కాంగ్రెస్**

సిద్దిపేట: 'రూ.2 వేలుగా ఉన్న పెన్షన్‌ను ఓట్ల కోసం రూ.4 వేలు చేస్తానని చెప్పి? ఓట్లేయించుకున్న తర్వాత హామీ నెరవేర్చకుండా? ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి చేసింది నయవంచన' అని మెదక్ లోక్ సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ? ఈరోజు గాంధీ భవన్‌లో 'నయవంచన' అంటూ బోర్డు పెట్టుకొని రేవంత్ రెడ్డి బిజెపిపై విమర్శలు గుప్పించాడని? కానీ నయవంచన పదానికి పర్యాయపదమే 'కాంగ్రెస్' అన్నారు. ప్రజలను మోసం చేసిన మీది నయవంచన కాదా? అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని మెజార్టీ ప్రజలను వంచించింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. భారత్‌లో ఇద్దరు ప్రధానులు? ఇద్దరు, రెండు జెండాలు ఉంటాయని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు. 'నేను సిద్దిపేట గడ్డమీది నుంచి రేవంత్ రెడ్డిని అడుగుతున్నా? డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పావు? కానీ అయిందా? ఇప్పటి వరకు కాలేదు. దీనినే నయవంచన అంటారు. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసి నాలుగు నెలలు అయినా రుణమాఫీ చేయలేదు చూడు.. దీనిని నయవంచన అంటారు రేవంత్ రెడ్డిగారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. వేల పెన్షన్ ఇస్తానని ఇప్పటికీ ఇవ్వలేదని? దీనినే నయవంచన అంటారన్నారు. ఈ దేశంలో పేద ప్రజలను వంచించిన పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు.పేదింటి ఆడబిడ్డకు రూ. 2500 ఇస్తామని చెప్పారు? ఈరోజు వరకు దానిని ఇవ్వలేదని, ఇదే నయవంచన అని ఎద్దేవా చేశారు. బిజెపి మాత్రం ప్రజలను ఎప్పుడూ మోసం



చేయలేదన్నారు. కాంగ్రెస్ మాట్లాడితే హామీ అంటారని? కానీ మోడీ మాత్రం గ్యారెంటీ అంటారని పేర్కొన్నారు.ఇటీవల రేవంత్ రెడ్డి మెదక్ వచ్చినప్పుడు ఏదిపడితే అదే మాట్లాడారని మండిపడ్డారు. తనకు ఇక్కడ గడీలు ఉన్నాయని రేవంత్ రెడ్డి విమర్శించారని? కానీ మా అమ్మానాన్న ఉండే గడీలను రేవంత్ రెడ్డి పేరిట రాసిచ్చేందుకు సిద్ధమని తాను అప్పుడే చెప్పానన్నారు. రైతువేదిక, వైకంఠధామం? ఇలా అన్నింటికి డబ్బులు ఇచ్చింది మోడీయే అన్నారు. మోసం, నయవంచనకు పర్యాయపదం కాంగ్రెస్ అన్నారు. మెదక్‌లో తన గెలుపును ఆపేందుకు రేవంత్ రెడ్డి, హరీశ్ రావులు ఒక్కటై విమానాల్లో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రలను తిప్పికొట్టాలని ప్రజలను కోరారు. మెదక్ జిల్లాకు మోదీ ఏం చేశారో చెప్పేందుకు తాను సిద్ధమన్నారు. అంతేకాదు మోడీ ఇచ్చిన నిధులకు సంబంధించి తాను పుస్తకాన్ని టైప్ చేయించి సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ చేశానన్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంపును ప్రారంభించిన జీహెచ్‌ఎంసి కమిషనర్

హైదరాబాద్,,తాము చదువుకుంటున్న సమయంలో విద్యార్థుల పై ఇంత ఒత్తిడి ఉండేది కాదని ఇప్పుడు చదువుకునే విద్యార్థులలో ఎక్కువగా ఒత్తిడి ఉంటుందని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. కూకట్ పల్లి జోనల్ పరిధిలోని 7వ ఫేజ్ లో జిహెచ్‌ఎంసి సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ తో కలిసి కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ జిహెచ్‌ఎంసి పరిధిలోని అన్ని చోట్లా ఈ సమ్మర్ క్యాంపులను ఏర్పాట్లు చేశామన్నారు. పిల్లలకు ఉపయోగపడే విధంగా వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఆటలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ లు వేసవి ముగిసే వరకు కొనసాగుతుందని వెల్లడించారు. పిల్లలకు ఈ ఆటలు ఇలానే కొనసాగించాలి అంటే జిహెచ్‌ఎంసి పరిధిలో అన్ని ఆటల విభాగాలలో మంచి కోచ్ లు సైతం అందుబాటులో ఉన్నారని వారిని మరింత నైపుణ్యంగా తీర్చిదిద్దేందుకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని కమిషనర్ అన్నారు.

# తెలంగాణలో ఉత్తారాఖండ్ సీఎం ప్రచారం

హైదరాబాద్,ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. నిజామాబాద్, వరంగల్ లో జరగనున్న నామినేషన్, సభలకు పుష్కర్ సింగ్ ధామి హాజరు అవుతారు. పుష్కర్ సింగ్ ధామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ హవా కొనసాగుతోంది. ఇండియా కూటమి కేవలం కుటుంబ కూటమిగా మారిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అత్యధిక సీట్లు గెలిచే అవకాశం ఉంది. తెలంగాణలో బీజేపీ ప్రభంజనం కొనసాగుతోందని అన్నారు.



# మోక్షజ్ఞ ఎంట్రీ.. వెయిటింగ్ తప్పదా..?

నందమూరి నట వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడో లెజెండ్ టైం లోనే మోక్షజ్ఞ క్యామియో ఉంటుందని ఆశపడ్డ ఫ్యాన్స్ కు ఆ సినిమా నిరాశపరచగా ఆ తర్వాత చాలా సినిమాలు వచ్చినా ఎందులోనూ మోక్షజ్ఞ కనిపించలేదు. నందమూరి వారసుడి ఎంట్రీపై రకరకాల ఊహాగానాలు వచ్చినా వాటిలో ఏది వాస్తవం ఏది అవాస్తవం అనేది తెలియక ఫ్యాన్స్ కన్ఫ్యూజ్ అవుతున్నారు. బాలయ్య బాబు తీసే ఆదిత్య 369 సీక్వెల్ ఆదిత్య 999 తోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటుందని కొందరు అంటుంటే బోయపాటి శ్రీను డైరెక్షన్ లోనే మోక్షజ్ఞ తెరంగేట్రం ఉంటుందని కొందరు చెబుతున్నారు. బాలకృష్ణ బోయపాటి కాంబో అంటే ఫ్యాన్స్ లోనే కాదు ఆడియన్స్ లో కూడా అంచనాలు భారీగా ఉంటాయి. బాలకృష్ణ ఇప్పుడు కొనసాగిస్తున్న ఈ ఫాం



ఆయనతో బోయపాటి చేసిన సింహా నుంచే మొదలైందని చెప్పొచ్చు. ఇదే పంథాలో మోక్షజ్ఞ కూడా బోయపాటి శ్రీను డైరెక్షన్ లో సినిమా చేస్తారని చెబుతున్నారు. ఇప్పటికే మోక్షజ్ఞ తెరంగేట్రానికి సంబంధించిన కథ రెడీ చేసినట్టు టాక్. ప్రస్తుతం బోయపాటి శ్రీను తన తర్వాత సినిమా బాలకృష్ణతోనే చేయనున్నారు. అఖండ 2 ఈ ఇయర్ సెకండ్ హాఫ్ లో సెట్స్ మీదకు వెళ్లబోతుంది. మరి అఖండ 2 లో ఏదైనా మోక్షజ్ఞ క్యామియో ప్లాన్ చేస్తారా అన్నది తెలియాల్సి ఉంది. మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపులకు ఇంకా వెయిటింగ్ తప్పేలా లేదంటూ పరిస్థితి కనిపిస్తుంది. మెసేజ్ ఇవ్వబోతున్న స్టార్ హీరో అఖండ 2 లో మోక్షజ్ఞ లేకపోతే డైరెక్ట్ గా సోలో సినిమాతోనే మోక్షజ్ఞ ప్రేక్షకుల ముందుకు వచ్చే ఛాన్స్ ఉంది. నందమూరి ఫ్యాన్స్ మాత్రం మోక్షజ్ఞ సినిమా కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. కొన్నాళ్లు క్రిష్ డైరెక్షన్ లో మోక్షజ్ఞ సినిమా ఉంటుందని హడావిడి చేశారు. ఇప్పుడు బోయపాటితోనే మోక్షజ్ఞ ఎంట్రీ అంటుంటారు. డైరెక్టర్స్ లిస్ట్ పెరుగుతుంది కానీ మోక్షజ్ఞ ఎంట్రీ మాత్రం జరగట్లేదు. ఫ్యాన్స్ అంచనాలను అందుకోవడం కోసమే మోక్షజ్ఞ ఫారిన్ లో యాక్టింగ్ కోర్స్ చేస్తున్నాడు. నందమూరి నట వారసుడిగా మోక్షజ్ఞ మీద ఉన్న అంచనాలు తెలిసిందే. మరి ఆ ఎక్స్ పెక్టేషన్స్ ను మోక్షజ్ఞ నిజం చేస్తాడా లేదా అన్నది చూడాలి. ఎప్పుడు ఎంట్రీ ఇచ్చినా సరే నందమూరి మోక్షజ్ఞ తాత తండ్రి లెగసీని కొనసాగిస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు.

## వరల్డ్‌కప్ బెర్త్ పక్కా చేసుకున్న పంత్.. సంజూకు మరోసారి మొండిచెయ్యేనా..?

సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం మేరకు ఢిల్లీ క్యాపిటల్స్ సారథి రిషబ్ పంత్ టీ20 వరల్డ్‌కప్ బెర్త్ పక్కా చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ వార్తా సంస్థ ఓ కథనంలో ఈ విషయాన్ని ప్రస్తావించింది.పంత్ టీ20 వరల్డ్‌కప్‌లో టీమిండియా ఫస్ట్ చాయిస్ వికెట్‌కీపర్ బ్యాటర్‌గా ఉంటాడని సమాచారం?. ఐపీఎల్ ప్రదర్శనల ఆధారంగా పంత్ వరల్డ్‌కప్ బెర్త్‌ను ఖరారు చేశారని తెలుస్తుంది. కారు ప్రమాదం తాలూకా గాయాల నుంచి ఇటీవలే బయటపడ్డ పంత్.. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇరగదీస్తున్నాడు. ఢిల్లీ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు.నిన్న గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో పంత్ పాత రోజులు గుర్తు చేశాడు. ఎడాపెడా బౌండరీలు, సిక్సర్లు బాది గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌లో 43 బంతులు ఎదుర్కొన్న పంత్.. 5 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 88 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో పంత్ అద్భుతమైన కెప్టెన్సీ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో పాటు 2 క్యాచ్‌లు కూడా పట్టాడు. వరల్డ్‌కప్‌కు ఎంపిక కావాలంటే ఇంతకంటే ఏం కావాలని పంత్ అభిమానులు అంటున్నారు.పంత్ వరల్డ్‌కప్ బెర్త్ ఖరారైందనుకుంటే సెకెండ్ ఛాయిస్ వికెట్‌కీపర్ ఎవరనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ స్థానంలో కోసం కేఎల్ రాహుల్, సంజూ శాంసన్ తీవ్రంగా పోటీపడుతున్నారు. ప్రస్తుతమున్న సమాచారం మేరకు ఈ రేసులో రాహుల్ ముందున్నట్లు తెలుస్తుంది. రాహుల్ మిడిలార్డర్‌లో బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌లు ఆడగలడని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే సంజూ శాంసన్‌కు మరోసారి మొండిచెయ్యి ఖాయం.

# సినీ ప్రస్థానం

## కల్కి జీతాలు.. అసలు లెక్కలు భారీగానే?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబోలో కల్కి 2898 ఏడీ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హిందూ పురాణాల స్ఫూర్తితో సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ జోనర్ లో ఈ మూవీ రూపొందుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై పాన్ ఇండియా లెవల్ లో భారీ హైప్ క్రియేట్ అయింది. సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కానీ ఈ మూవీ రిలీజ్ పై సస్పెన్స్ ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే ఈ సినిమాను రూపొందిస్తున్న ప్రముఖ బ్యానర్ వైజయంతీ




మూవీస్.. తమకు బాగా కలిసొచ్చిన మే9వ తేదీన కల్కిని విడుదల చేయనున్నట్లు ఎప్పుడో ప్రకటించేసింది. జగదేక వీరుడు అతిలోక సుందరి, మహానటి అదే రోజున విడుదల అయ్యి మంచి హిట్ అయ్యాయి. దీంతో కల్కిని కూడా అప్పుడే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ మే 13వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ సందర్భంగా కల్కి రిలీజ్ వాయిదా పడడం పక్కానే. ఇప్పుడు కల్కి కొత్త రిలీజ్ డేట్ పై మేకర్స్ మల్లగుల్లాలు పడుతున్నారు. మే 30వ తేదీన రిలీజ్ చేయాలని డిస్ట్రిబ్యూటర్లు కోరుతుండగా.. జూన్ లో విడుదల చేయాలని మేకర్స్ అనుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు. అయితే ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల అమితాబ్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. మెసేజ్ ఇవ్వబోతున్న స్టార్ హీరో ఇప్పుడు కల్కి సినిమాకు గాను వీరందరి రెమ్యునరేషన్స్ పై నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. ఈ మూవీని వైజయంతీ బ్యానర్ రూ.600 కోట్లతో రూపొందిస్తున్నట్లు టాక్. అయితే ప్రొడక్షన్ కాస్ట్ కన్నా.. నటీనటుల రెమ్యునరేషన్లకే ఎక్కువ ఖర్చు అయినట్టు తెలుస్తోంది. దాదాపు రూ.250 కోట్లు.. కేవలం నటీనటుల కోసం ఖర్చు చేసినట్లు సమాచారం. ఈ మూవీకి గాను ప్రభాస్ భారీ స్థాయిలో పారితోషికం అందుకున్నట్లు తెలుస్తోంది. బాహుబలి తర్వాత ప్రభాస్ రేంజ్ బాగా పెరిగిన విషయం తెలిసిందే. అందుకు తగ్గట్లు కల్కి మేకర్స్ ఆయనకు రూ.150 కోట్లను రెమ్యునరేషన్ గా ఇచ్చినట్లు టాక్. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కు చెరో రూ.20 కోట్ల రేంజ్ లో ఇచ్చినట్లు తెలుస్తోంది. దీపికా పదుకొణె రూ.20 కోట్లు, దిశా పటానీ రూ.5 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. మొత్తంగా భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో, బాక్సాఫీస్ వద్ద ఎలాంటి లాభాలు సంపాదిస్తుందో చూడాలి

## బాబోయ్ కీర్తి కూడా గ్లామర్ గేట్లు ఎత్తేసిందిగా ..!

సౌత్ లో ఎంత టాప్ హీరోయిన్ గా ఉన్నా సరే కొందరు భామలు గ్లామర్ విషయంలో కొన్ని లిమిటేషన్స్ పెట్టుకుంటారు. మిగతా హీరోయిన్స్ ఎంత రెచ్చిపోయి గ్లామర్ షో చేస్తూ తమకంటూ ఒక ప్రత్యేకత ఉండేలా గ్లామర్ విషయంలో కండీషన్స్ పెడుతుంటారు. కేవలం అభినయంతోనే ఆడియన్స్ ను మెప్పించాలనే ఆలోచనతో కొందరు కథానాయికలు ఉంటే.. ఎలాగైనా ప్రేక్షకుల మెప్పు పొందాలనే ఆలోచన మరికొందరికి ఉంటుంది. సౌత్ సినిమాల్లో కేవలం తమ యాక్టింగ్ తోనే మెప్పించి నార్త్ సైడ్ వెళ్లగానే గ్లామర్ షో చేస్తున్న హీరోయిన్స్ కొందరు ఉంటారు. సౌత్ లో మంచి ఇమేజ్ తెచ్చుకున్న హీరోయిన్స్ కూడా బాలీవుడ్ నీళ్లు పడగానే గ్లామర్ గేట్లు ఎత్తేస్తారు. ఇక్కడ నుంచి అక్కడకు వెళ్లిన చాలామంది హీరోయిన్స్ ఇదే బాట కొనసాగించగా లేటెస్ట్ గా అదే దారిలో వెళ్తుంది మహానటి కీర్తి సురేష్. మలయాళ సినిమాలతో కెరీర్ మొదలు పెట్టి కీర్తి సురేష్ తెలుగు, తమిళ భాషలతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. మహానటితో



నేషనల్ అవార్డ్ సైతం అందుకున్న ఈ అమ్మడు ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా ఓపెన్ అవుతుంది. మెసేజ్ ఇవ్వబోతున్న స్టార్ హీరో సౌత్ లో స్టార్ క్రేజ్ తోనే బాలీవుడ్ ఆఫర్ అందుకున్న కీర్తి సురేష్ వరుణ్ ధావన్ తో బేబీ జాన్ సినిమాలో నటించింది. కాలీస్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా ముందు ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు అది మే ఎండింగ్ కు వెళ్లింది. బేబీ జాన్ ప్రచార చిత్రాలు రిలీజ్ కాగా అందులో కీర్తి సురేష్ గ్లామర్ ట్రీట్ చూసి సౌత్ ఆడియన్స్ షాక్ అవుతున్నారు. బాలీవుడ్ వెళ్లగానే కీర్తి సురేష్ కూడా గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసిందని అంటున్నారు. ఒశ్రీబనీ ఖీవజీట – సిలికాన్ సిటీలోనూ మహేష్ బిజినెస్! లేటెస్ట్ గా బేబీ జాన్ సినిమాలోని ఒక సాంగ్ లో కీర్తి సురేష్ లుక్ ఆడియన్స్ ని డిస్ట్రబ్ చేస్తుంది. ఇన్నాళ్లు సౌత్ లో క్లీన్ సర్టిఫికెట్ తో మెప్పించిన కీర్తి సురేష్ బాలీవుడ్ వెళ్లగానే ఇలా స్కిన్ షోతో రెచ్చిపోతుందని అంటున్నారు. కీర్తి సురేష్ ఫ్యాన్స్ అయితే ఆమె లోని ఈ ట్రాన్స్ ఫర్మేషన్ కి ఖుషి అవుతున్నారు. బేబీ జాన్ హిట్ పడితే మాత్రం కీర్తి సురేష్ కు బాలీవుడ్ లో వరుస అవకాశాలు వచ్చేలా ఉన్నాయి. సో రష్మిక తర్వాత కీర్తి సురేష్ కూడా అక్కడ బిజీ అయ్యేలా ఉంది.

## చర్మం మరియు జుట్టుకు బొప్పాయి అందించే బ్యూటీ బెనిఫిట్స్!!



మీ చర్మం మరియు జుట్టు సంరక్షణకు సహజ చికిత్సలు ఉత్తమ మార్గం. సింథటిక్ కెమికల్ బేస్డ్ ప్రొడక్ట్స్ వాడే బదులు నేచురల్ ప్రొడక్ట్స్ వాడటం మంచిది. సహజ పదార్థాలు మీ చర్మం మరియు జుట్టును నిర్వహించడానికి సహాయపడతాయి. అందువలన, మీరు ఎటువంటి దుష్ప్రభావాలను అనుభవించలేరు. కానీ సింథటిక్ ఉత్పత్తులు అకాల వృద్ధాప్యం మరియు జుట్టు రాలడం వంటి అనేక దుష్ప్రభావాలను కలిగిస్తాయి. బొప్పాయి మీ జుట్టు మరియు చర్మాన్ని సంరక్షించగల ఒక పండు. మీ చర్మం మరియు జుట్టుకు పోషణ కోసం ఇక్కడ కొన్ని సాధారణ బొప్పాయి ఫేస్ మరియు హెయిర్ మాస్క్‌లు ఉన్నాయి. అవి ఏమిటో ఈ కథనంలో తెలుసుకోండి. ఈ మాస్క్‌లు చర్మం మరియు జుట్టును ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, మాయిశ్చరైజ్ చేయడానికి, ఉపశమనానికి మరియు బలోపేతం చేయడానికి సహాయపడతాయి. జుట్టు మరియు చర్మం కోసం ప్రయోజనాలు బొప్పాయిలో ఉండే పెపైన్ చర్మ సంరక్షణలో అద్భుతంగా సహాయపడుతుంది. దీన్ని హెయిర్ ప్యాక్ గా అప్లై చేస్తే, ఇది చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది, రంధ్రాలను అన్‌లాగ్ చేస్తుంది మరియు నిస్తేజంగా మరియు మొటిమలను నివారిస్తుంది. అదనంగా, బొప్పాయిలోని విటమిన్ సి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా కాపాడుతుంది, డార్క్ స్పాట్‌లను కాంతివంతం చేస్తుంది మరియు కొల్లాజెన్ మరియు ఎలాస్టిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. బొప్పాయి యొక్క ప్రయోజనాలు జుట్టు సంరక్షణకు కూడా విస్తరించాయి. బొప్పాయి మృతకణాలను తొలగించడం ద్వారా మీ చర్మ రూపాన్ని మెరుగుపరుస్తుంది మరియు ఇందులోని అధిక బీటా కెరోటిన్ కంటెంట్ చర్మపు రంగును మెరుగుపరుస్తుంది. అదనంగా, ఇది చర్మానికి తేమను అందించి అందంగా మార్చుతుంది. బొప్పాయి మరియు మలయ్ ఫేస్ ప్యాక్ బొప్పాయిలో పెపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చనిపోయిన చర్మ కణాలను ఎక్స్‌ఫోలియేట్ చేయడం ద్వారా ప్రకాశవంతమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. ఇందులోని విటమిన్ సి మరియు ఫోలేట్ కంటెంట్ చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలు నుండి తీసుకోబడిన మలైలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది యవ్వనమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది మరియు చర్మంలో నీటిని నిలుపుకోవడం ద్వారా పొడిబారకుండా చేస్తుంది. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి, మీరు కొంచెం బొప్పాయి గుజ్జును కలపాలి మరియు దానికి ఒక టేబుల్ స్పూన్ మలాయ్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తిరుమలలో అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప బొప్పాయి మరియు తేనె ఫేస్ మాస్క్ బొప్పాయి ఒక అద్భుతమైన సహజ ఎక్స్‌ఫోలియంట్. ఇది చనిపోయిన చర్మ కణాలను కరిగించి, రంధ్రాలను అన్‌లాగ్ చేస్తుంది మరియు నిస్తేజాన్ని నివారిస్తుంది. తేనె చర్మానికి అద్భుతమైన పదార్థం. ఎందుకంటే ఇది సహజమైన మాయిశ్చరైజర్. అంటే చర్మంలో తేమను ఆకర్షిస్తుంది మరియు నిలుపుకుంటుంది. ఈ మాస్క్ చేయడానికి, పావు కప్పు పండిన బొప్పాయిని మెత్తగా చేసి, దానికి రెండు టేబుల్ స్పూన్ల తేనె కలపాలి.

## సుహాస్ సినిమాకు ఇది కిక్కిచ్చే డీల్



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఒక్కో మెట్టు ఎక్కుతూ పైకి వస్తున్న హీరోల్లో సుహాస్ ఒకరు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా మంచి పేరు సంపాదించుకున్న సుహాస్.. కలర్ ఫోటో మూవీతో హీరోగా పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత హీరోగానే కాకుండా కమెడియన్ గా, విలన్ గా ఏ పాత్ర అయినా అదరగొడుతున్నారు. రైటర్ పద్మభూషణ్, అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టారు. శ్రీరంగనీతులు మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు సుహాస్. మూడు కథల సమాహారంగా తెరకెక్కిన ఈ ఆంథాలజీ ఫిల్మ్ బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇప్పుడు ప్రసన్న వదనం మూవీతో మరికొద్ది రోజుల్లో థియేటర్లలోకి రానున్నారు సుహాస్. అర్జున్ వీకే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా.. డిఫరెంట్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతోంది. వేసవి కానుకగా ఈ సినిమా మే 3వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. సీక్వెల్ తో మెసేజ్ ఇవ్వబోతున్న స్టార్ హీరో అయితే ప్రసన్నవదనం సినిమా నైజాం డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తమిళనాడులో కూడా మైత్రినే ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. ఇప్పుడు కర్ణాటక థియేట్రికల్ రైట్స్ ను హోంబలే ఫిల్మ్స్ దక్కించుకుంది. కేజీఎఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ మూవీస్ నిర్మించిన ఆ సంస్థ.. ప్రసన్నవదనం మూవీని రిలీజ్ చేయడం విశేషం. ఇప్పటికే ప్రసన్న వదనం మూవీ నుంచి రిలీజైన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా సినిమాపై మంచి హైప్ క్రియేట్ చేసింది. ఎవరి ముఖాలు సరిగ్గా కనిపించని ఫేస్ బ్లైండ్ నెస్ అనే విచిత్రమైన వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిగా కనిపించనున్నారు సుహాస్. అలాంటి వ్యక్తి జీవితం ఎలా ఉంటుంది? ఆ సమస్య వల్ల హీరో ఎదుర్కొన్న ఇబ్బందులు చుట్టూ ఈ సినిమా అంతా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. అరుణ్ వీకే దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని లిటిల్ థాట్స్ సినిమాస్ బ్యానర్ పై మణికంఠ, ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో సుహాస్ సరసన పాయల్ రాధాకృష్ణ నటిస్తోంది. రాశీ సింగ్, నందు, వైవా హర్ష చెముడు, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత, కుశాలిని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ బుల్గేనిన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.

## టీ20 వరల్డ్ కప్‌కు భారత జట్టు ఇదే..? ఊహించని ప్లేయర్‌కు చోటు!

టీ20 వరల్డ్‌కప్-2024లో భాగమయ్యే భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ మరో నాలుగు, ఐదు రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ టోర్నీలో భాగమయ్యే ఆ జట్లు తమ వివరాలను మే 1లోపు ఐసీసీకి సమర్పించాల్సి ఉంది.దీంతో భారత జట్టును ఎంపిక చేసే పనిలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ పడింది.ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు టీ20 వరల్డ్‌కప్ కోసం బారత జట్టును అంచనా వేస్తున్నారు. ఈ జాబితాలోకి తాజాగా టీమిండియా మాజీ స్పిన్నర్ హార్భజన్ సింగ్ చేరాడు. టీ20 ప్రపంచకప్ కోసం తన 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును భజ్జీ ఎంపిక చేశాడు. ఈ జట్టులో ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, ఓపెనర్ శుబ్‌మన్ గిల్, పేసర్ మహ్మద్ సిరాజ్‌లకు భజ్జీ ఛాన్స్ ఇవ్వలేదు.వీరితో పాటు స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్‌ను సైతం హార్భజన్ ఎంపిక చేయలేదు. అయితే అనూహ్యంగా ఈ జట్టులో భజ్జీ పేసర్ అవేష్ ఖాన్‌కు చోటివ్వడం గమనార్హం. ప్రస్తుత ఐపీఎల్‌లో సీజన్‌లో రాజస్తాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న అవేష్ ఖాన్ డెత్ ఓవర్లలో తన బౌలింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు.ఈ క్రమంలోనే హార్భజన్ అవేష్‌కు చోటిచ్చాడు. ఇక భజ్జీ ఎంపిక చేసిన జట్టులో ఐపీఎల్‌లో అదరగొడుతున్న మయాంక్ యాదవ్, శివమ్ దూబే, యశస్వీ జైశ్వాల్‌కు చోటు దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్‌గా రిషబ్ పంత్‌ను హార్భజన్ ఎంచుకున్నాడు. అదేవిధంగా స్పెషలిస్టు స్పిన్నర్ల కోటాలో కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్‌ను హార్భజన్ ఎంపిక చేశాడు.టీ20 ప్రపంచ కప్ 2024 కోసం హర్భజన్ సింగ్ భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, రింకు సింగ్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా, అవేష్ ఖాన్, అర్ష్దీప్ సింగ్, మయాంక్ యాదవ్



